ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 03.03.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ శాసనమండలి మూడు నియోజకవర్గాల ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది.

2. రాష్ట్రానికి కేంద్రం హామీలు ఇచ్చినా, నిధులు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.

3. ఇంటర్మీడియట్ పరీక్షలు ఎల్లుండి నుంచి ప్రారంభమవుతాయి. 2 నిమిషాలు ఆలస్యంగా పరీక్షల హాలుకు చేరుకోవడానికి అనుమతి ఇస్తారు.

4. ఛత్తీస్‌గఢ్ లో సిపిఐ (మావోయిస్ట్) పార్టీకి చెందిన 14 మంది మావోయిస్టులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ బి రోహిత్ రాజు ముందు లొంగిపోయారు.

**REV. INVALID:**

తెలంగాణ శాసనమండలి మూడు నియోజకవర్గాల ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. మూడు స్థానాలు అంటే మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ గ్రాడ్యుయేట్లు , ఉపాధ్యాయ నియోజకవర్గాలు, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు ఈ ఎన్నికలు జరిగాయి. కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియం కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు జరుగుతోంది. పట్టభద్రుల ఎన్నికల పరిశీలకుడు బుద్ధ ప్రకాష్ జ్యోతి , ఉపాధ్యాయ పరిశీలకుడు బెన్‌హూర్ మహేష్ దత్ , రిటర్నింగ్ అధికారి , కలెక్టర్ పమేలా

సత్పతి కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌ను తెరిచారు. తెరిచిన బ్యాలెట్ బాక్స్ లలో దాదాపు 20 శాతం ఓట్లు చెల్లకుండా పోయాయని సంబంధిత అధికారులు తెలిపారు.

**PTC, KMN**

**పొన్నం ప్రభాకర్**

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం అవసరమైన నిధుల కోసం కేంద్రానికి ఎప్పటికప్పుడు విజ్ఞప్తి చేస్తున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కేంద్రం నుంచి నిధులు తేవడంలో కిషన్ రెడ్డి కి ప్రణాళిక లేద ని విమర్శించారు. కుల గణనను కేంద్రంలో ఆమోదింప చేసే బాధ్యత రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులదే అన్నారు.

పిటిసి, సిద్దిపేట

**INTERMEDIATE:**

2025 ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలకు దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. మార్చి 5 నుండి పరీక్షలు నిర్వహించనున్నారు. ఈరోజు హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో ఇంటర్ బోర్డ్ ఎగ్జామినేషన్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ... అభ్యర్థులు ఉదయం 8.30 గంటలలోపు పరీక్షా హాలులో కి ప్రవేశించాలని , ఉదయం 9 గంటలకు ప్రశ్నాపత్రాలు అంది స్తారని తెలిపారు. ఉదయం 9 గంటల తర్వాత 2 నిమిషాల వరకు గ్రేస్ టైమ్ లభిస్తుందన్నారు.

**సౌండ్ బైట్**

కాగా, వేసవి కాలం దృష్ట్యా, అన్ని పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహి స్తారు. రాష్ట్రంలోని అన్ని పరీక్షా కేంద్రాల లో CCTV కెమెరాలు అమర్చడంతో

ఈసారి ఇంటర్ పరీక్షలు ప్రత్యేక తను సంతరించుకున్నాయి. సెంట్రల్ BIE కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ పరీక్షలను పర్యవేక్షిస్తారు.

**PTC, HYD**

**SLBC:**

నాగర్ కర్నూల్ జిల్లా SLBCలో సొరంగం కూలిపోయిన ఘటనలో రాడార్ సర్వే తర్వాత రెస్క్యూ బృందాలు, శాస్త్రవేత్తలు కార్మికుల ఉనికి కోసం తనిఖీ చేస్తు న్నట్లు అధికారులు ఈరోజు తెలిపారు. కార్మికులను కనుగొనేందుకు హైదరాబాద్‌లోని నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (NGRI) శాస్త్రవేత్తలు సొరంగం లోపల గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ తో (GPR) సర్వే నిర్వహించారు. సొరంగంలో బురద ,నీరు నిండిపోయి ఉంది. దీంతో రెస్క్యూ సిబ్బంది , శాస్త్రవేత్తలు చేస్తున్న ప్రయత్నాల కు విఘాతం కలుగుతోంది . అయితే , పరిస్థితులు మెరుగుపడటంతో శాస్త్రవేత్తలు మళ్ళీ సర్వే నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నారని అధికారులు తెలిపారు. నిన్న సొరంగాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెస్క్యూ అధికారులతో చర్చలు జరిపారు.

**PTC, NK**

**TUMMALA:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వపురం మండలం దుమ్ముగూడెం ఆనకట్టను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. నిధుల పంపిణీలో కేంద్రం దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్ష చూపుతోందని ఆయన ఈ సందర్భంగా ఆరోపించారు. రాష్ట్రం ఒక రూపాయి పన్ను చెల్లిస్తే, దానికి ప్రతిగా 42 పైసలు మాత్రమే కేంద్రం నుంచి లభిస్తున్నాయని, బీహార్ విషయంలో ప్రభుత్వం చెల్లించే ప్రతి రూపాయికి 7 రూపాయలు ఇస్తున్నారని ఆయన విమర్శించారు. ఆర్థిక సహాయంలో కేంద్రం బిజెపియేతర రాష్ట్రాలను నిర్లక్ష్యం చే స్తోందని వివక్ష చూపుతోందని తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు.

**PTC, BKGM**

**దామోదర రాజనర్సింహ**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మెడికల్ కాలేజీలు , వాటి అనుబంధ బోధనా ఆసుపత్రుల నిర్మాణ పనులపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్‌లో ఈరోజు జరిగిన సమావేశంలో రోడ్లు, భవనాలు, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నిర్మాణ పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని అధికారులను దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. మెడికల్ విద్యార్థులకు , పేషెంట్లకు ఇబ్బంది కలిగించకూడదని సూచించారు. పనులను విభజించుకోవాలని , వర్షాకాలం వచ్చే లోపల ముఖ్యమైన పనులన్నీ పూర్తి చేయాలని మంత్రి కోరారు.

PTC, SANGAREDDY

**DAIRY:**

పాడి పరిశ్రమ దేశాభివృద్ధికి దోహదపడటమే కాకుండా , గ్రామీణాభివృద్ధికి, చిన్న రైతుల శ్రేయస్సుకు కూడా గణనీయంగా దోహదపడుతుందని కేంద్ర సహకార మంత్రి అమిత్ షా అన్నారు. న్యూఢిల్లీలో పాడి పరిశ్రమలో సుస్థిరత, వలయాకార ఆర్థిక వ్యవస్థనపై జరిగిన వర్క్ షాప్‌ను అమిత్ షా ప్రారంభించి మాట్లాడుతూ... పాడి పరిశ్రమ దేశ పోషకాహారాన్ని అందిస్తుందని అన్నారు. 62 శాతం మహిళలు ఈ రంగం లో ఉన్నారని మహిళా సాధికారతలో కూడా పాడి పరిశ్రమ ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. శ్వేత విప్లవం 2.0 కార్యక్రమానికి పాడి రంగంలో సుస్థిరత, వలయాకార ఆర్థిక వ్యవస్థ ముఖ్యమైనవని అమిత్ షా అన్నారు.

**సౌండ్ బైట్ ... అమిత్ షా**

దేశంలోని 80 శాతం జిల్లాల్లో పాడి పరిశ్రమ యూనియన్ ల ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని అమిత్ షా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ మాట్లాడుతూ, గత పదేళ్లలో దేశంలో పాల ఉత్పత్తి 63 శాతానికి పైగా పెరిగిందని అన్నారు.

**NSD**

**MAOIST:**

ఛత్తీస్‌గఢ్ లో సిపిఐ (మావోయిస్ట్) పార్టీకి చెందిన 14 మంది మావోయిస్ట్ లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసు సూపరింటెండెంట్ బి రోహిత్ రాజు ముందు లొంగిపోయారు. ఈ సందర్భంగా ఈరోజు పోలీసు సూపరింటెండెంట్, మీడియాతో మాట్లాడుతూ... మావోయిస్టులు తమ కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకున్నారని, అందుకోసం 'ఆపరేషన్ చేయూత' ద్వారా గిరిజనుల కోసం జిల్లా పోలీసులు, CRPF తీసుకుంటున్న సంక్షేమం, అభివృద్ధి చర్యల గురించి తెలుసుకుని లొంగిపోయారని వివరించారు. గత రెండు నెలల్లో పోలీసులు ఇచ్చిన పిలుపు మేరకు ఇప్పటి వరకు 44 మంది మావోయిస్టులు జిల్లా పోలీసుల ముందు లొంగిపోయారు.

**PTC, BKGM**

**PREZ AWARDS:**

రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఈరోజు కొత్త ఢిల్లీలో 8వ విజిటర్స్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ... దేశంలో అనేక విద్యా సంస్థలకు ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించే సమర్థత ఉందని అన్నారు. మన దేశంలో మరింత పరిశోధనను ప్రోత్సహించాలని కోరారు. కృత్రిమ మేధ రంగంలో కొత్త చర్యలు చేపట్టాలని రాష్ట్రపతి ఉన్నత విద్యా సంస్థల అధిపతులను కోరారు.

NSD

**WILDLIFE DAY:**

ఈరోజు ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా దేశంలో వన్యప్రాణుల సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. పర్యావరణ , అటవీ, వాతావరణ శాఖ సహజ వారసత్వాన్ని పరిరక్షించడం లక్ష్యంగా విధానాలు , చట్టబద్ధ చర్యలు, కార్యక్రమాలు చేపట్టింది. ఇటీవలి కాలంలో దేశంలో వన్యప్రాణుల సంరక్షణ , రక్షణను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది.

**NSD**

**KAVITHA:**

BRS MLC, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కవిత పోస్ట్‌కార్డ్ ఉద్యమాన్ని ప్రారంభించారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమైన మహిళా సంక్షేమ పథకాల విషయంలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 10 వేల పోస్ట్‌కార్డ్‌లను పంపారు. ఈ సందర్భంగా కవిత ఈరోజు హైదరాబాద్‌లో తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందని, మహిళలకు ద్రోహం చేసిందని ఆరోపించారు. **PTC, HYD**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 3 MAR, 2025**
**SDP:HR (Released at 16:34) PAGE NO: 01**

**<u>TUMMALA:</u>** State Agriculture minister Tummala Nageswara Rao toured Ashwapuram mandal in Bhadradri Kothagudem district and inspected the Dummugudem dam. He alleged that the Centre is discriminating against southern States in fund devolution. He said if the State pay one rupee in taxes, it receives only 42 paise in return, whereas Bihar gets 7 rupees for every rupee paid by its government. He further accused the Centre of neglecting non-BJP states in financial assistance. PTC/BKGM 7

**<u>SLBC:</u>** Rescue teams involved in tunnel collapse operation of SLBC in Nagarkurnool district are inspecting locations identified by scientists for possible human presence, following a radar survey, officials said today. Scientists from the National Geophysical Research Institute (NGRI) in Hyderabad conducted a Ground Penetrating Radar (GPR) survey inside the tunnel to look for signs of human presence. The challenging conditions inside the tunnel, including slush and

water, complicated the efforts of both rescue personnel and scientists. However, officials noted that with improving conditions the scientists are ready to carry out the survey again. Drilling was also carried out at locations where NGRI scientists had detected “anomalies” inside the tunnel. Chief Minister Revanth Reddy, who visited the tunnel site and held discussions with rescue officials yesterday said the exact location of eight trapped persons remains unknown and his government is taking all necessary steps to expedite the rescue efforts. Eight persons--engineers and labourers have been trapped under the collapsed roof of the Srisailam Left Bank Canal (SLBC) tunnel since February 22 and the rescue operations are on in full swing to pull them out to safety. PTC/NK 6

**KAVITHA:** BRS MLC and Telangana Jagruthi founder Kavitha launched a postcard movement. She sent 10,000 postcards to Chief Minister Revanth Reddy, demanding concrete action on key women-centric schemes ahead of International Women’s Day on March 8. Addressing the media at her residence in Hyderabad today, Kavitha charged the Congress government with betraying women by failing to implement its election promises. She warned that if no official announcement was made by March 8, she said women would take their protest to 10,000 villages. The BRS MLC demanded that the promised 2,500 rupees of monthly allowance for women be implemented immediately and urged the government to distribute scooters to girls who have turned 18, as per the Congress manifesto. PTC/HYD10



**INVALID:** The counting of votes polled in the Medak-Nizamabad-Adilabad-Karimnagar Graduates and Teachers MLC constituencies election started in Karimnagar town at Ambedkar Indoor stadium counting centre this morning. Counting began at 8 am for the polling held on February 27.Graduates election observer Budda Prakash Jyothi, Teachers observer official Benhur Mahesh Dutt Ekka and Returning officer and Collector Pamela Satpathy opened the strong room in the presence of counting agents. The process of preparing bundles of ballot papers is being done. About 20 per cent of votes are being found invalid in ballot boxes opened as part of the counting of votes. PTC/KMN 9

**MAOIST:** As many as 14 cadres of CPI (Maoist) Party from Chhattisgarh surrendered before Superintendent of Police B Rohith Raju in Bhadradri Kothagudem district. Speaking to the media today, the Superintendent of Police said that the Maoists decided to lead a peaceful life with their family members and

surrendered after learning about welfare and development measures being taken by the district police, CRPF for tribals through ‘Operation Cheyutha’. So far as many as 44 Maoists surrendered before the district police in the last two months after a call given by the police at a get together meet. The Maoists who surrendered today realized banned CPI (Maoist) Party has lost support and trust among the tribal people for some time now because of its outdated ideologies, extortion and obstruction of development of the agency area, he said. PTC/BKGM 11

**INTERMEDIATE:** Nearly 10 lakh students of both first and second year regular and private modes, registered for Intermediate Public Examinations 2025 - Theory. The exams are scheduled to be conducted from March 5. Addressing a press conference in Hyderabad today, Board of Intermediate Examination (BIE) Secretary Krishna Aditya said candidates should occupy seats in the exam hall by 8.30 a.m and question papers will be provided at 9 a.m. A grace time of up to five mins will be given beyond 9 a.m. All exams, in view of the hot weather conditions, will be conducted between 9 a.m. and 12 noon. The exams this time are also unique because all examination centres in the State are equipped with a CCTV unit and monitored at the command control centre set up at the Central BIEs office. PTC/HYD 11



**DAIRY:** Union Cooperation Minister Amit Shah has said that the dairy sector not only contributes to the development of the country but also contributes significantly to rural development and the prosperity of small farmers. Inaugurating the workshop on sustainability and circularity in the dairy sector in New Delhi, Shah said, the Dairy sector also takes care of the nutrition of the country. He said the Dairy sector is also playing an important role in women’s empowerment as 62 per cent of women are associated with this sector. He said that sustainability and circularity in the dairy sector are important for White Revolution 2.0. Shah stressed the need to create a Dairy Union in 80 per cent of the districts of the country. Speaking on the occasion, the Union Minister for Fisheries and Dairying, Rajiv Ranjan Singh said Milk production in the country has increased by more than 63 per cent in the last ten years. NSD 12

**REV. INVALID:** The counting of votes for the Telangana Legislative Council elections from three constituencies is underway. The three seats are Medak-Nizamabad-Adilabad-Karimnagar Graduates' and Teachers' constituencies and Warangal-Khammam-Nalgonda Teachers' constituency. The counting of votes is in process in Karimnagar town at Ambedkar Indoor stadium counting centre.

Counting began at 8 am for the polling held on February 27.Graduates election observer Budda Prakash Jyothi, Teachers observer official Benhur Mahesh Dutt Ekka and Returning officer and Collector Pamela Satpathy opened the strong room in the presence of counting agents. The process of preparing bundles of ballot papers is being done. About 20 per cent of votes are being found invalid in ballot boxes opened. PTC/KMN 10

**WILDLIFE DAY:** The World Wildlife Day is being observed today to celebrate wild animals and plants. The Union government has taken several initiatives for Wildlife Conservation and Protection in the country. The Environment, Forest and Climate Change Ministry have instituted a comprehensive framework of policies, legislative measures, and initiatives aimed at conserving and protecting this natural heritage. In recent years, the Central government has taken several measures to promote wildlife conservation and protection in India. NSD 7



**KTR:** A day after BRS working president KT Rama Rao served an ultimatum on the State government over release of irrigation water for farmers in Sircilla district, officials visited Ranganayaka Sagar canal in Jakkapur of Thangallapalli mandal in the district today. Irrigation officials led by Superintendent Engineer Ravinder and farmers examined the canal and promised to release water into the canal to protect standing crops. The SE also promised to enhance the water flow. PTC/RS 6

**PREZ. - AWARD EARLY:** President Droupadi Murmu today presented the 8th Visitors Awards at Rashtrapati Bhavan in New Delhi. Speaking on the occasion, she said several education institutions in the country have potential of achieving global brand value. She stressed on the need for further promotion of research in the country. The President also urged the leaders of higher education institutions to take new steps in the field of Artificial Intelligence. NSD 6

**ADD SLBC:** NDRF Commandant VVN Prasanna Kumar said that operation to save eight workers trapped in the SLBC tunnel collapse are underway at full capacity and added with around twelve agencies working around the clock to locate the trapped victims. NDRF Commandant said approximately twelve agencies are working around the clock to find the victims. He said still they have not been able to locate them so far. PTC/NK 6

**HEADLINES**

1. The counting of votes for the Telangana Legislative Council elections from three constituencies is underway.

2. Union Cooperation Minister Amit Shah says dairy sector not only contributes to the development of the country but also contributes significantly to rural development.

3. As many as 14 cadres of CPI (Maoist) Party from Chhattisgarh surrenders before Bhadradri Kothagudem police.

4. Intermediate exams to begin from day after tomorrow. Intermediate board allows a grace time of up to five minutes late to enter exam hall.

**ORDER-** REV INVALID – DAIRY – MAOIST – SLBC – ADD SLBC -

**BREAK-** TUMMALA – WILD LIFE – INTERMEDIATE – KAVITHA – PREZ AWARD – KTR – OTHER ITEMS IF ANY…..